క్లుప్తంగా

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



దుకాణంలో సోదాలు చేస్తున్న ఎస్‌ఐ

బత్తలపల్లి: గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బత్తలపల్లి ఎస్‌ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం ఆయన గరిశలపల్లి గ్రామంలో పోలీసు సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. అనంతరం అనుమానితుల ఇళ్లు, రౌడీ షీటర్లు, బెల్ట్‌షాపులు తనిఖీలు నిర్వహించారు. ఏఎస్‌ఐలు తిరుపాలు, సోమశేఖర్ మూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల పరిశీలకుడిగా ఆవుటాల రమణారెడ్డి

కొత్తచెరువు: వైఎస్సార్ సీపీ కొత్తచెరువు మండలం ఎన్నికల పరిశీలకుడిగా జిల్లా వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డిని నియమించారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల పరిశీలకుడిగా నియమించినందుకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

నేడు ఎన్నికల ప్రచారం

ఎన్పీకుంట: కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ శుక్రవారం మండలంలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి గురువారం తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పంటకోత ప్రయోగం

ఎన్పీకుంట: మేకలచెరువు, గంగెద్దులవారిపల్లి గ్రామాల్లో రబీలో సాగైన వేరుశనగ పంటకు సంబంధించి మండల వ్యవసాయ శాఖ అధికారి లోకేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఎకరాకు ఎకరాకు సరాసరిగా 1220 కేజీల దిగుబడి వస్తుందని అంచనా వేశారు.

పుస్తకాలు, బీరువా వితరణ

కదిరి అర్బన్: కరీం రుమాని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు స్థానిక ఎస్టీఎస్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూ విభాగాని బీరువా, 250 ఉర్దూ పుస్తకాలను గురువారం అందజేశారు. అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీ కర్నూల్ విశ్రాంత వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ముజఫర్ అలీ షమీర్ ఈ ట్రస్ట్‌తో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత తెలిపారు.

సచివాలయం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ ఆంజనప్ప

నల్లచెరువు: ఉబిచర్ల పంచాయతీ సచివాలయాన్ని డీఎల్‌పీఓ ఆంజనప్ప గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించాలని, యూనిఫాం ధరించాలని ఉద్యోగులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి గంగాధర పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి



నారాయణరెడ్డి (ఫైల్)

చెన్నేకొత్తపల్లి: యర్రంపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నారాయణరెడ్డి (58) గుండెపోటుతో మృతి చెందాడు. ఈయన గురువారం ఉదయం చెన్నేకొత్తపల్లికి వచ్చాడు. బస్టాండ్ సమీపంలో కుప్పకూలిపోవడంతో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

ఆరోపణలు తగదు

గాండ్లపెంట: టీడీపీ నాయకులు ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు హెచ్చరించారు. ఎంపీపీ తాతం జగన్మోహన్, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, రాష్ట్ర బీసీ కార్యదర్శి నరసింహాగౌడ్, కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, తాలుకా రైతు సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డిలు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014లో తప్పుడు హామీలతో టీడీపీ అధికారంలోకి వచ్చిందన్నారు. హామీలను విస్మరించడంతో ప్రజలు టీడీపీని తరిమికొట్టారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ జనరంజకమైన పాలన అందిస్తోందన్నారు. టీడీపీ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు

పుట్టపర్తి అర్బన్: పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల వరకు నమోదవుతున్నాయని, ఈ పరిస్థితుల్లో వడదెబ్బ తగిలే సూచనలు ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎనుమలపల్లి పీహెచ్‌సీ ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న పేర్కొన్నారు. గురువారం ఆమె పుట్టపర్తి మండలం జగరాజుపల్లిలో సీహెచ్‌ఓ నగేష్‌తో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. బయట పనులన్నీ ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం 3 గంటల తరువాత చేసుకోవాలన్నారు. కాటన్ దుస్తులు ధరించాలని, ప్రయాణంలో చెప్పులు ధరించాలని, గొడుగు, తాగునీరు వెంట తీసుకెళ్లాలన్నారు.

జగనన్న పేదల పక్షం.. బాబు పెత్తందారుల పక్షం



ధర్మవరం 28వ వార్డులో సరితాల బాషా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 172 కుటుంబాలవారు



4వ వార్డు కౌన్సిలర్ జేసీబీ రమణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 150 కుటుంబాలు

- 99శాతం హామీలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే
- ఎన్నికల్లో మరోమారు వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి
- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- ధర్మవరంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన 330 కుటుంబాలు

ధర్మవరం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అఖండ విజయాన్ని అందించి పెత్తందారుల పక్షమైన చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని ధర్మవరం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ జేసీబీ రమణ ఆధ్వర్యంలో వెంకటేశ్, అశోక్, రామకృష్ణ, ఆతకాలప్ప, సుధాకర్, నారాయణ నాయక్, పళ్లా ఆంజనేయులు, బాలు, ఈశ్వరయ్య, హరికృష్ణలతో పాటు 150కుటుంబాలు, 28వ వార్డు ఇన్‌చార్జ్ సరితాల బాషా ఆధ్వర్యంలో దాసరి సత్యమయ్య, ఆంజనేయులు, పలవర మద్దిలేటి, శ్రీనివాసనాయక్, నీరుగంటి శ్రీరాములు, రంగయ్య, చీమల భాస్కర్,ఆంజనేయులు, రంగయ్యతో పాటు 172కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. అదేవిధంగా ముదిగుబ్బ మండల కేంద్రం నుంచి మాజీ ఎంపీటీసీ నారాయణస్వామి, ఆదినారాయణ, కేశవయ్య, రామాంజినేయులు, క్రిష్ణ, చందు, దాసూనాయక్, రాములు, మరో 8 కుటుంబాలవారు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేసి సీఎం జగన్ విశ్వసనీయతను చాటుకున్నారన్నారు. ఐదేళ్లలో డీబీటీ ద్వారా ఒక్క ధర్మవరం నియోజకవర్గంలోనే రూ.3,200కోట్లు నిధులను జమ చేశారన్నారు. నాడు నేడు ద్వారా ఆసుపత్రులు, పాఠశాలలు, రహదారులు, బైపాస్‌రోడ్లు, జాతీయ రహదారులు, అర్బన్‌హెల్త్ సెంటర్‌లు, ఆర్‌వోబీలు వంటి అభివృద్ధి పనులను రూ.5వేల కోట్లతో నిర్మించారన్నారు. ఇంతటి సంక్షేమం, అభివృద్ధి చేస్తున్న సీఎం గతంలో ఎవరైన ఉన్నారా? అని ప్రశ్నించారు.

చంద్రబాబు కుట్రలు చేస్తారు తస్మాత్ జాగ్రత్త: అధికారమే పరమావధిగా చంద్రబాబు కుట్రలు చేస్తారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అభిమానం చూరగొనలేక జెండాలను కలుపుకుని ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నారన్నారు. జగన్‌మాత్రం జనంతోనే పొత్తు పెట్టుకున్నారన్నారు. జనసేన పవన్‌కళ్యాణ్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉంటూ తమ అభ్యర్థుల్ని గెలిపించుకునే సత్తాలేక చతికిలపడుతున్నారన్నారు. పిఠాపురంలో తనని గెలిపించమని పవన్‌కళ్యాణ్ ప్రాధేయపడటం చూస్తుంటే జాలేస్తుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, జేసీబీ రమణ, పెణుజూరు నాగరాజు, నాయకులు తొండమాలరవి, అమీర్‌బాషా, సుబ్బారెడ్డి, మల్లేపల్లి సర్పంచ్ పాళ్యం క్రిష్ణ, దొరిగిల్లు చంద్ర, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలోకి చేరిన ముదిగుబ్బ మాజీ ఎంపీటీసీ నారాయణస్వామి తదితరులు

తండ్రి తరఫున తనయుడి ప్రచారం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి

ఓడీచెరువు: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు కిషన్ రెడ్డి అల్లాపల్లి పంచాయతీలోని బోయపల్లి, కొక్కంటివారిపల్లి, కోనపల్లోలపల్లి, బురుజుపల్లి, పగడాలవారిపల్లిలో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కన్వీనర్ రాజునాయుడు అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్ రెడ్డి, బూత్ స్థాయి మేనేజర్ గోవర్దన్ రెడ్డి, బోయపల్లి జనార్దన్ రెడ్డి, హనుమంతరెడ్డి పాల్గొన్నారు. డబురువారిపల్లిలో తలారి నారాయణప్ప అనారోగ్యంతో మృతి చెందగా కిషన్ రెడ్డి వెళ్లి నివాళులర్పించారు. జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, ఎంపీపీ పర్వీన్ భాను, కన్వీనర్ రాజు నాయుడు, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, హరినాథరెడ్డి, అశోక్ రెడ్డి, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాజశేఖరరెడ్డి

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయాన్ని పార్టీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖరరెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం అర్చకులు కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ ఎం.గోవిందరెడ్డి, కన్వీనర్ నర్సిరెడ్డి, చెన్నేకొత్తపల్లి సర్పంచ్ ధనుశ్రీ, సొసైటీ అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి నాయకులు వన్నా హనుమంతరెడ్డి, పుల్లారెడ్డి, నరసింహారెడ్డి, శివారెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, మేడాపురం రాము, రామయ్య, బొగ్గు ప్రసాద్, కిష్ట, ఓబులేసు, లింగమయ్య, కుళ్లాయప్ప, నారాయణ స్వామి, కిష్టప్ప, నాగభూషణ, సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేస్తే మరింత సంక్షేమం

- ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హిందూపురం ఎంపీ అభ్యర్థి జె.శాంతమ్మ



ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, శాంతమ్మ

బత్తలపల్లి: ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హిందూపురం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని జె.శాంతమ్మ విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని అప్పరాచెరువు గ్రామంలో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. ఎలాగైనా అధికారంలోకి రావడానికి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మహాకూటమి పేరుతో మీ ముందుకు వస్తున్నారని, ఆ కూటమికి ఓటు వేస్తే రాష్ట్రం సర్వనాశనమవుతుందని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, హిందూపురం ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను గెలిపించాలన్నారు. అంతకు ముందు వారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైస్ ఎంపీపీ గజ్జల వెంగళరెడ్డి, సర్పంచు శారదమ్మ, ఉప సర్పంచు లింగమయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఈశ్వరరెడ్డి, నాయకులు వెంకటరంగారెడ్డి, సత్యనారాయణరెడ్డి, భాస్కరరెడ్డి, రామసుబ్బారెడ్డి, కొండారుపల్లి ఈశ్వరయ్య, రాజీవ్‌రారెడ్డి, ముత్యాలు, నరేంద్ర, ఈశ్వరయ్య, చాకలి కాశప్ప, శంకరరెడ్డి, రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, అశ్వనికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న కోసం ఉద్యోగాలకు రాజీనామా



మాట్లాడుతున్న వలంటీర్లు, క్షేత్ర సహాయకుడు

గాండ్లపెంట: మండల కేంద్రానికి చెందిన ఇద్దరు గ్రామ వలంటీర్లు, ఉపాధిహామీ పథకం క్షేత్ర సహాయకుడు ఒకరు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. వలంటీర్లు ఆజాద్, నటరాజ్, క్షేత్ర సహాయకుడు నాగరాజు గురువారం విలేకరులతో మాట్లాడుతూ తాము స్వచ్ఛందంగా రాజీనామా చేశామన్నారు. సీఎం జగనన్న రాష్ట్రాభివృద్ధికి ఎంతో శ్రమించారన్నారు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దీంతో ఆయన తరఫున ఎన్నికల ప్రచారం చేసేందుకు కోడ్ అడ్డంకిగా ఉండటంతో తమ ఉద్యోగాలకు రాజీనామా చేసినట్లు తెలిపారు. కదిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌అహ్మద్ విజయానికి, సీఎం వైఎస్ జగనన్న గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేద్దాం



శివపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



శివపురంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాప్తాడులో మరోసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేద్దామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శివపురం, కేఎన్ పాళ్యం, మద్దెలచెరువు, వేపకుంట, భానుకోట, కొండపల్లి గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. శివపురం, మద్దెలచెరువు, భానుకోట గ్రామాల్లో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారన్నారు. డీబీటీ పద్ధతిలో 130 సార్లు బటన్ నొక్కి రూ.2.75 లక్షల కోట్లను పేద ప్రజలకు నేరుగా అందజేశారన్నారు. టీడీపీ నేత చంద్రబాబు తన 14 ఏళ్ల పాలనలో ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుండా ప్రజలను కల్లిబొల్లి మాటలతో మోసం చేశారన్నారు.

పరిటాల కుటుంబాన్ని తరిమేద్దాం

25 ఏళ్ల పాటు ఫ్యాక్షన్ రాజకీయాలతో పెనుగొండ, రాప్తాడు నియోజకవర్గాలను అతలాకుతలం చేసిన పరిటాల కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో కూడా ఓడించి నియోజకవర్గం నుంచి శాశ్వతంగా తరిమేద్దామని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. పరిటాల రవీంద్ర హయాంలో రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో జరిగిన ఫ్యాక్షన్, వర్గ కక్షలతో వందలాది మంది ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. పరిటాల సునీత ధన దాహం వల్ల ఇక్కడి పేద ప్రజలకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. పరిటాల కుటుంబ సభ్యులు మాత్రం రెండు ఎకరాల నుంచి రూ.2 వేల కోట్లకు ఎదిగారని విమర్శించారు. కానీ వారి సొంత మండలం రామగిరిలో ఉన్న పేరూరు డ్యాంకు చుక్కనీరు కూడా తీసుకుని రాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఫ్యాక్షన్ గొడవలు లేకుండా ప్రజలంతా ప్రశాంతంగా జీవిస్తున్నారన్నారు. సీఎం జగన్ సహకారంతో పేరూరు డ్యాంకు కృష్ణా జలాలు తీసుకొచ్చామన్నారు. సొంత నిధులతో రైతులకు ఉచితంగా బోర్లు వేయించటంతో పాటు కి.మీ పొడవున కాలువలు తవ్వించి ప్రజలకు సాగు, తాగునీరు అందిస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకురాలు గంగుల భానుమతి, సుధీర్‌రెడ్డి, నరసింహాగౌడ్, ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతిప్రసాద్, వైస్ ఎంపీపీ పద్మావతి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

కనగానపల్లి: మండలంలోని నరసంపల్లి, బద్దలాపురం, యలకుంట్ల, తగరకుంట, పాతపాళ్యం, తూంచర్ల గ్రామ పంచాయతీల్లో శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తారని ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ ఓ ప్రకటనలో తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కనగానపల్లి: మండలంలోని శివపురం, వేపకుంట గ్రామాల్లో టీడీపీకి చెందిన పలువురు నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో కురుబ మల్లికార్జున, మాదిగ మురళి, రామలింగ తదితరులు ఉన్నారు.

పల్లె గిమ్మిక్కులకు మోసపోవద్దు

- గాజులపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి ప్రతి ఎకరాకూ నీరిస్తాం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



వంకరకుంటలో అపర్ణారెడ్డి ఎన్నికల ప్రచారం

పుట్టపర్తి అర్బన్: గిమ్మిక్కు రాజకీయాలకు, కుయుక్తులకు నిలువుటద్దమైన పల్లె రఘునాథరెడ్డి మాటలకు నియోజకవర్గ ప్రజలు మోసపోరాదని ఎమ్మెల్యే, పుట్టపర్తి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం పుట్టపర్తి మండల పరిధిలోని ఇరగరాజుపల్లి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ భారతమ్మతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు ఓట్లు అడిగేందుకు వస్తే ఏ ముఖం పెట్టుకొని గ్రామాల్లోకి వస్తున్నారో అడగాలన్నారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని తేల్చి చెప్పి టీడీపీ నాయకుల చెంప చెళ్లుమనిపించాలన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయిన వెంటనే గాజులపల్లి వద్ద ఉన్న రిజర్వాయర్ పనులు పూర్తి చేసి ప్రతి ఎకరాకూ కృష్ణా జలాలను పారిస్తామన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీలు హనుమంతరెడ్డి, రంగన్న, కోఆప్షన్ మెంబర్ మాబుసాహెబ్, మండల కన్వీనర్ నరసారెడ్డి, కొట్లపల్లి సర్పంచ్ కుళ్లాయిరెడ్డి, నాయకులు మాధవరెడ్డి, ఫొటో సాయి, గంగాద్రి, వెంకటరెడ్డి, రంగనాథ్, నంజిరెడ్డి, మహేశ్వరరెడ్డి, సతీష్‌రెడ్డి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ: ప్రజల సంక్షేమానికి సీఎం జగనన్న పెద్దపీట వేశారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి తెలిపారు. తన భర్త, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తరఫున గురువారం ఆమె వంకరకుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శ్రీధర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. సర్పంచ్ కుళ్లాయప్ప, నాయకులు టీడీ విజయశేఖర్‌రెడ్డి, ఓబిరెడ్డి, చిన్నాగప్ప, హైదరాబాద్ ఓబిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగిరెడ్డి, కే.ఓబిరెడ్డి, శివారెడ్డి, కేశప్ప, రమణ పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తరఫున ఆయన బావమరిది రాఘవరెడ్డి గురువారం పుట్టపర్తి మండలం బొంతలపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ హనుమంతరెడ్డి, ఎంపీటీసీ కుళ్లాయప్ప, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, నరసారెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీలను వంచించిన చంద్రబాబు

- జగనన్నతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం
- వైఎస్సార్‌సీపీ కదిరి అభ్యర్థి మక్బూల్ అహ్మద్



ఏటిగడ్డ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్ మక్బూల్ అహ్మద్



26వ వార్డులో ఎన్నికల ప్రచారం చేపట్టిన బీఎస్ దిల్షాద్ పర్వీన్ మక్బూల్

కదిరి అర్బన్: చంద్రబాబు ముస్లిం మైనార్టీ ద్రోహి, ఆయన ఏ రోజూ ప్రజలకు మంచి చేయాలని ఆలోచించిన వ్యక్తి కాదని, ఆయన రాజకీయ జీవితమంతా పొత్తులు, కుయుక్తులతో సాగిందని వైఎస్సార్ సీపీ కదిరి నియోజకవర్గ అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. పట్నం పంచాయతీ పరిధిలోని పట్నం, ఏటిగడ్డతండా, వీరేపల్లిపేట, రాచువారిపల్లితండాలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించారన్నారు. ముస్లింలను ఉన్నత పదవుల్లో కూర్చోబెట్టిన ఘనత ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఏనాడు మైనార్టీలను గుర్తించని చంద్రబాబుకు ఇఫ్తార్ విందులో పాల్గొనే అర్హత లేదన్నారు. చంద్రబాబు కపట ప్రేమను నమ్మితే రాబోవు రోజుల్లో మైనార్టీలకు సమస్యలు తప్పవని చెప్పారు. అనంతరం ప్రతి గడపకూ వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను, ఎంపీ అభ్యర్థి శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ రాధాబాయ్, సర్పంచ్ చలపతినాయక్, మండల కన్వీనర్ ప్రకాష్, వైస్ ఎంపీపీ అనంద్‌నాయక్, అగ్రీ అడ్వయిజరీ జిల్లా బోర్డు మెంబర్ సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పట్నం గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు..అభివృద్ధికి చోటు

కదిరి టౌన్: వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పట్టణంలోని 28, 33వ వార్డులలో కౌన్సిలర్ నూహిరా దాదాపీర్ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు కిన్నెర కళ్యాణ్‌కుమార్, మురళి, ఓంప్రకాష్, రవి, షాను, శంకర్, బాబ్జాన్, గంగాధర్, సలీమ్, పూలమండి రవి, వలీ, రియాజ్ పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ సతీమణి బీఎస్ దిల్షాద్ మక్బూల్ 26వ వార్డులో ఎన్నికల ప్రచారం చేపట్టారు. తన భర్తతోపాటు ఎంపీ అభ్యర్థి శాంతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీషా, వైస్ చైర్‌పర్సన్ కొమ్ము గంగాదేవి పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు శ్రీకారం

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం బత్తలపల్లి గ్రామంలో శ్రీ సత్యసాయిబాబా నిర్మించిన సీతారామాలయాన్ని రూ.25 లక్షలతో జీర్ణోద్ధరణ చేశారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించనున్న సీతారాముల సమేత ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు పురోహితులు గురుస్వామి బృందం శ్రీకారం చుట్టింది. గురువారం గణపతి పూజ, అఖండ దీపారాధన, కలశ స్థాపన, నవగ్రహ పూజ గ్రామోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం పలు పూజా కార్యక్రమాలను చేపట్టనున్నారు. శనివారం వేలాది మంది భక్తుల నడుమ విగ్రహ ప్రతిష్ఠాపన, అన్నదానం ఉంటుంది.

వీఆర్‌ఏ మృతి



తలారి చంద్రశేఖర్

ధర్మవరం రూరల్: రావులచెరువు గ్రామానికి చెందిన రెవెన్యూ సహాయకుడు(వీఆర్‌ఏ) తలారి చంద్రశేఖర్(53) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. విధి నిర్వహణలో భాగంగా గ్రామంలో ఉండగా కుప్పకూలిపోయాడు. ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య పోతక్క, కుమారుడు, కుమార్తె ఉన్నారు. చంద్రశేఖర్ మృతికి రెవెన్యూ సిబ్బంది ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఆలయంలో కిక్కిరిసిన భక్త జనం

- 30 బ్రహ్మ రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



నృసింహాలయంలో భక్తుల రద్దీ

కదిరి: ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన రథోత్సవం ఈ నెల 30న శనివారం అశేష భక్తజన సందోహం మధ్య జరగనుంది. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తాదులతో ఆలయ ప్రాంగణం రథోత్సవానికి రెండు రోజుల ముందే కిటకిటలాడిపోతోంది. ఇదిలా ఉండగా రథోత్సవం నాడు రథాన్ని ప్రారంభించేందుకు ఆరోజు ఉదయం 7.20 గంటల నుండి 8.10 గంటల మధ్య శుభ ముహూర్తంగా అర్చక పండితులు నిర్ణయించారు. రథం లాగేందుకు ఆనవాయితీగా వచ్చే కుటాగుళ్ళ, బేరిపల్లి, నాగిరెడ్డిపల్లి, గంగిరెడ్డిపల్లి, మూర్తిపల్లికి చెందిన భక్తాదులను నేరుగా వెళ్లి ఆలయ అధికారులు ఆహ్వానించి వచ్చారు. రథోత్సవం నాడు పట్టణంలో సుమారు 60 చోట్ల ఉచిత అన్నదానం చేసేందుకు దాతలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కాగా రథోత్సవం సందర్భంగా ఆరోజు పట్టణంలో కొన్ని ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు కదిరి డీఎస్పీ శ్రీలత తెలిపారు. తిరువీధుల్లో బస్సులతో పాటు ఇతర వాహనాలు తిరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.